హామీల అమలులో సర్కారు విఫలం

సిద్దిపేట: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, పట్టణాధ్యక్షుడు సంపత్‌రెడ్డి

నంగునూరు: గట్లమల్యాల గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌లో గాంధీ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు, చెవిలో పువ్వులు ధరించి నిరసన తెలుపుతునన బీఆర్ఎస్ శ్రేణులు


అక్కన్నపేట: రామవరంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ ముఖ్యనాయకులు

బెజ్జంకి: గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

420 రోజుల్లో 420 వాగ్దానాల అమలు శూన్యం

- బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు
- నల్లబ్యాడ్జీలు, చెవిలో పువ్వులు పెట్టుకొని గాంధీ విగ్రహాల ఎదుట నిరసన
- జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని గురువారం బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. బీఆర్ఎస్ అధిష్టానం, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు గడుస్తుందని, ఇప్పటి వరకు ప్రజలకు ఇచ్చినటువంటి 420 హామీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలందరూ పథకాల అమలు కోసం వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నా, అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు సీఎం, మంత్రులు, విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ ప్రతిపక్షాలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుం దన్నారు. అనంతరం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– న్యూస్ నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, జనవరి 30

చిన్నకోడూరులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, నాయకులు


సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

కొండపాకలో గాంధీ విగ్రహానికి వినతిప్రతం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణరావుపేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్కూక్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జగదేవ్‌పూర్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు

కొండపాక: దుద్దెడలో గాంధీ విగ్రహానికి వినతిప్రతం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎన్ఆర్ఐ దంపతుల సేవలు ఆదర్శం

ముస్త్యాల గ్రామాభివృద్ధి దాతలు ఎన్ఆర్ఐ దంపతులతో ఎమ్మెల్యే, గ్రామస్తులు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 30: మండలంలోని ముస్త్యాల గ్రామానికి ఎన్ఆర్ఐ దంపతులు పెడతల ప్రతాప్‌రెడ్డి, బాలమణిరెడ్డి చేస్తున్న సేవలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్ఆర్ఐ దంపతులు రూ.13లక్షలతో గ్రామంలో నిర్మించిన గ్రంథాలయాన్ని ఎన్ఆర్ఐ పెడతల ప్రతాప్‌రెడ్డి, అంగన్‌వాడీ భవనాన్ని పెడతల బాలమణిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాల యానికి తనవంతుగా కావాల్సిన పుస్తకాలను త్వరలో అందజేస్తానని హామీ ఇచ్చారు. ముస్త్యాల గ్రామవాసులే కాకుండా ఇతర గ్రామాల యువతీయువకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పెడతల దంపతులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కమలాకర్, పార్వతీసత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు రాజేశ్ గౌడ్, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మల్లమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

మల్లమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, జనవరి 30: మల్లమ్మకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి నానమ్మ గురువారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతురాలి స్వగ్రామం కిష్టంపేటకు చేరుకొని మల్లమ్మకు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్, మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, నాయకులు తలారి కిషన్, బుడిగె గురువయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

చౌడారం బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

చౌడారంలో కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు, నాయకులు

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు
- కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

చిన్నకోడూరు, జనవరి 30: సిద్దిపేట ప్రజలపై సీఎం రేవంత్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చొరవతో చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామానికి బీటీ రోడ్డు రెన్యువల్‌కు ఇటీవల రూ.కోటి 50 లక్షలు నిధులు మంజూరు కావడంతో గ్రామస్తులు గరువారం హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హరీశ్‌రావు ఇటీవల గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులు, నాయకులు బీటీ రోడ్డు రెన్యువల్ చేయాలని కోరడంతో స్పందించి నిధులు మంజూరుకు కృషి చేశారని తెలిపారు. సిద్దిపేటను అన్నిరంగాల్లో ముందు వరుసలో ఉంచారన్నారు. సిద్దిపేట ప్రజలు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, రైతుబంధు జిల్లా మాజీ డైరెక్టర్ మేడికాయల వెంకటేశం, సీనియర్ నాయకుడు ఏమిరెడ్డి భూంరెడ్డి, జంగిటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు ఉమేశ్‌చంద్ర, కాల్వ ఎల్లయ్య, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, యువజన విభాగం మండల అధ్యక్షుడు గుండెల్లి వేణు, బాలయ్య, రవీందర్‌రెడ్డి, పానుగంటి రమేశ్, రఘు, రాజశేఖర్‌రెడ్డి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌తో ప్లెక్సీల తొలిగింపు

పట్టణంలో వివిధ పార్టీల పోస్టర్లను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

హుస్నాబాద్ టౌన్, జనవరి 30: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కావడంతో పార్టీల ప్రచార బోర్డులను గురువారం మున్సిపల్ అధికారులు తొలిగించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్టీల ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలిగించారు. అనుమతులు లేకుండా ప్రచారానికి సంబంధించిన హోర్డింగ్‌లు, బోర్డులు, ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న మంజులారాజనర్సు

సిద్దిపేట, జనవరి 30: ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు అన్నారు. గురువారం సిద్దిపేటలోని 35వ వార్డులో మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు సహకారంతో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ భూంపల్లి శ్రీలతా శ్రీహరిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని 26వ వార్డ్‌లో శ్రీ హాసిని ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు సాయి ప్రసన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి శారద, కౌన్సిలర్ గుండ్ల యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భ కోశ వ్యాధి పరీక్షలు

గర్భకోశ వ్యాధి పరీక్షలు చేస్తున్న హరికిషన్

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 30: పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని మద్దూరు మండల పశువైద్య కేంద్రం వైద్యాధికారి హరికిషన్ అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరోనిగడ్డలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు చేయడంతో పాటు దూడలకు నట్టల మందు, కొన్ని పశువులకు చూడి పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యులు ఉషారాణి, నితిన్‌కుమార్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న కూడవెల్లి జాతర

కూడవెల్లిలో భక్తుల సందడి

దుబ్బాక, జనవరి 30: కూడవెల్లి రామలింగేశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. రెండోరోజు గురువారం భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన రంగుల రాట్నాలు, మిఠాయి దుకాణాల వద్ద భక్తుల సందడి నెలకొంది.

మహిళా ఆత్మహత్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 30: ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మోతె గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. భూంపల్లి ఎస్సై హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన గోత్రాల జ్యోతి (36) బీడీలు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తుంది. రెండు ఏండ్ల కిందట జ్యోతికి గుండె నొప్పి రావడంతో చికిత్స చేయించుకుంది. అప్పటి నుంచి బీడీలు చేయక పోవడంతో ఇల్లు గడవక ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. ఈనెల 29న ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలి అన్న సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా సీపీఎస్

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

చేర్యాల, జనవరి 30: ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసే వరకు పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మెరుగైన పీఆర్సీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం కృషి చేస్తామన్నారు. గురుకులాల పని వేళలను శాస్త్రీయ బద్ధంగా మార్పు చేయాలన్నారు. ఐదురకాల గురుకులాలకు కామన్ డైరెక్టర్ ఏర్పాటు చేసి విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు, కేజీబీవీలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేలు, సమగ్రశిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు టైంస్కేల్ వర్తింపజేయాలన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పుల్లూరు బండ జాతర

సిద్దిపేట, జనవరి 30: సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు బండ జాతర రెండోరోజు భక్తులతో కిక్కిరిసింది. ఉత్సవాల్లో భాగంగా గురువారం అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి గోపాల కాల్వలు సేవ, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించి, ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి బండపై ఊరేగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మాజీ సర్పంచ్ నరేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లతావెంకట్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల ర్యాలీ

బెజ్జంకి, జనవరి 30: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు బెజ్జంకి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్‌రావు, హెచ్ఎం రేవతి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

కొమురవెల్లి, జనవరి 30: కొమురవెల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఏఎస్సై సత్యనారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లుతో కలిసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో అవగాహన ర్యాలీ

గజ్వేల్, జనవరి 30: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని విద్యార్థులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఇందిరా పార్కు మీదుగా అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సీఐలు సైదా, మురళి, ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చేర్యాల, జనవరి 30: ప్రమాదాల నివారణకు వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం మద్దూరులో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించవద్దు

సిద్దిపేట టౌన్, జనవరి 30: తల్లిదండ్రులు మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించవద్దని ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు నిబంధనలపై విద్యార్థులతో కలిసి గురువారం పాత బస్టాండ్ వద్ద అవగాహన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై గోపాల్‌రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రాంతి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంవీఐ శంకర్‌నారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పోక్సో కేసులో నేరస్తుడికి శిక్ష

సిద్దిపేట అర్బన్, జనవరి 30: పోక్సో కేసులో నేరస్తుడికి 20 ఏండ్ల కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించిన ఘటన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల పరిధిలోని గో గ్రీన్ గ్రాండ్ ఇంటిగ్రేటెడ్ అపార్ట్‌మెంట్‌లో ఉంటూ పెయింటింగ్ పనిచేస్తున్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అజయ్, అదే అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి మనుమరాలైన మూడేండ్ల పాపపై ఐదునెలల క్రితం లైంగికదాడి చేశాడని ఫిర్యాదు రావడంతో త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసి, విచారణ అనంతరం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. గురువారం డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి సాయిరమాదేవి వాదనలు విని నేరం రుజువైనందున నేరస్తుడికి 20ఏళ్ల కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించారు. కేవలం ఐదు నెలల్లోనే ట్రయల్ పూర్తిచేసి నేరస్తుడికి శిక్ష విధించారని తెలిపారు. నేరస్తులకు శిక్ష పడినప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులను, కోర్టు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

మట్ట శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక, జనవరి 30: దుబ్బాక మున్సిపల్ కమిషనర్‌గా మట్ట శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. గురువారం శ్రీనివాస్‌రెడ్డి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయం నుంచి దుబ్బాకకు వచ్చారు. ఇప్పటివరకు దుబ్బాక కమిషనర్‌గా పని చేసిన రమేశ్‌కుమార్ కామరెడ్డి మున్సిపల్ కార్యాలయానికి బదిలీఅయ్యారు.

ములుగు తహసీల్దార్‌గా ఆరీఫా

ఆరీఫా

ములుగు, జనవరి 30: ములుగు తహసీల్దార్‌గా ఆరీఫా గురువారం బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా ఉన్న ప్రవీణ్‌రెడ్డి మర్కూక్‌కు బదిలీ కాగా, మర్కూక్ తహసీల్దార్‌గా ఉన్న ఆరీఫా ములుగుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

- మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

సిద్దిపేటలో సీజ్ చేసిన భవనం

గజ్వేల్‌లో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ నర్సయ్య

సిద్దిపేట/గజ్వేల్, జనవరి 30: అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. నిర్మాణాలను సైతం అనుమతులకు అనుగుణంగా నిర్మించాలని సూచించారు. అనుమతులు లేకుండా నూతన గృహాలు నిర్మించినా, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవన్నారు. సమావేశం అనంతరం బావిస్కాన్ పూల్ వద్ద నియమ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న కుంభాల సంతోష్‌రెడ్డి ఇంటిని పోలీసుల సహకారంతో టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులతో కలిసి సీజ్ చేశారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

అనుమతులకు వ్యతిరేకంగా ఇంటి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. గురువారం పట్టణంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న ఇండ్లను పరిశీలించారు. కొత్తగా ఇంటి నిర్మాణం చేయదల్చుకునేవారు మున్సిపల్ కార్యాలయంలో అనుమతి తీసుకున్న తర్వాతే నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనుమతులకు వ్యతిరేకంగా చేపడితే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టీపీవో శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటిని కూల్చారంటూ ఆత్మహత్యాయత్నం

ఆత్మహత్యాయత్నం చేస్తున్న నిర్మల కుటంబసభ్యులు

సిద్దిపేట, జనవరి 30: ఇంటిని అకారణంగా కూల్చారంటూ సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఓ కుటుంబం ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ఘటన గురువారం సిద్దిపేటలో చోటుచేసుకుంది. పట్టణంలోని 12వ వార్డు కాళ్లకుంట కాలనీకి చెందిన పస్పునూరి నిర్మల కుటుంబసభ్యులు ఇంటిని నిర్మించుకున్నారు. మున్సిపల్ అధికారులు వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గురువారం ఇంటి గోడను కూల్చివేశారు. సమాచారం ఇవ్వకుండా ఇంటిని ఎలా కూలుస్తారని బాధితులు పస్పునూరి నిర్మల, చంద్రం, స్వామి కీర్తన, శశిధర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిని రక్షించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. ఇంటికి ట్యాక్సీ కడుతున్నా కూల్చడం ఏంటని ప్రశ్నించారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ఇదే విషయమై గతంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదని మండిపడ్డారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

విద్యార్థుల వినూత్న ప్రదర్శన

రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు, ఎస్ఐ రఘుపతి, పోలీసులు

రాయపోల్, జనవరి 30: మండల కేంద్రంలో విద్యార్థులు హెల్మెట్లు ధరించి వినూత్న ప్రదర్శనతో పాటు పాఠశాల నుంచి గ్రామ చావిడి వద్ద పోలీసులు, ఉపాధ్యాయులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, ఎస్ఐ రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, గ్రామ నాయకులు రవీందర్‌రెడ్డి, కిష్టారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.